వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

క్లుప్తంగా

నేటి నుంచి వీర్ల అంకాలమ్మ బోనాల ఉత్సవాలు



కారెంపూడి: పల్నాటి రణ క్షేత్రం కారెంపూడిలో కొలువై ఉన్న పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి శుక్రవారం సాయంత్రం గ్రామోత్సవానికి బయలు దేర నుంది. ఏడాదిలో శ్రావణమాసం శుక్రవారం అమ్మవారిని బయటకు తీస్తారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం భక్తులు కుంకుమ బండ్లతో తరలివచ్చి అమ్మ వారికి బోనాలు చెల్లిస్తారు. అలాగే పోలేరమ్మ తల్లి, పాతపాటేశ్వరమ్మ, పోతురాజు, బొడ్రాయిలకు కూడా పూజలు చేస్తారు. సాయంత్రం అంకాలమ్మ అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహిస్తారు. అమ్మవారి ఆలయ ధ్వజస్తంభానికి గ్రానైట్ వేసి, చుట్టూ స్టీల్ రైలింగ్‌ను వెలుగూరి శ్రీనివాసరావు ఏర్పాటు చేయించారు. అలాగే బొడ్రాయిని కూడా చలువాది మాధవరావు సుందరీకరించారు. శ్రావణమాసం మొత్తం అమ్మవారికి ప్రతి శుక్రవారం, ఆదివారం గ్రామస్తులందరూ ఉమ్మడిగా బోనాలు సమర్పించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. గ్రామ పెదకాపు బొమ్మిన శ్రీనివాసరావు సహకారంతో అమ్మవారి బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని అర్చకులు సంజీవ్‌కుమార్ తెలిపారు.

మాచర్లలో అన్నదానం



మాచర్ల : పట్టణంలో రామకృష్ణ సేవా సమితి, స్వామి వివేకానంద సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా పేదలకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో అనాథలు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని గోవిందరెడ్డి నిర్వహించారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, నెహ్రూనగర్, రింగ్‌రోడ్డు, చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంతాల్లో పలువురు పేదలకు ఆయన స్వయంగా వడ్డించారు.

మాచర్ల రూరల్ ఎస్ఐగా నారాయణ



మాచర్ల రూరల్: మాచర్ల రూరల్ ఎస్ఐగా మేర్ల పాక నారాయణ ఉద్యోగ బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఆయన గతంలో రాజుపాలెం, క్రోసూరు మండలాల్లో ఎస్ఐగా పనిచేసి సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల జిల్లాకు బదిలీపై వెళ్లి ఎన్నికల అనంతరం మాచర్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఏర్పడేందుకు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. వర్గాలు, గ్రూపులు లేకుండా పోలీసులతో ప్రజలు సోదరభావంతో మెలిగేలా పనిచేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఎస్ఐ టి.రాజశేఖర్ వీఆర్‌కు వెళ్లారు.

ముటుకూరు సర్పంచ్‌గా చెన్నయ్య

దుర్గి: మండల పరిధిలోని ముటుకూరు గ్రామానికి చెందిన టీడీపీ నేత దొండపాటి చెన్నయ్య గురువారం సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం గొంది నాసరయ్య దీర్ఘకాలిక సెలవుపై వెళ్లటంతో ఆయన స్థానంలో చెన్నయ్య బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ చెన్నయ్యతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సాయిశంకర్, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మహనీయులు పోరాడి సాధించినది స్వాతంత్ర్యం

ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల: పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తహసీల్దార్ కార్యాలయం, మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్‌లో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు మేము భారతీయులమని గర్వంగా చెప్పుకునేలా ఎంతో మంది పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుబాబు, పాఠశాల హెచ్ఎం లింగాల ధనలక్ష్మి, పట్టణ కన్వీనర్ పాండురంగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా వేడుకలు

విజయపురిసౌత్: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయపురిసౌత్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాగార్జున కొండపై అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ గోపినాథ్ జెనా జాతీయ జెండాను ఆవిష్కరించి ఆనాటి త్యాగధనుల గురించి మాట్లాడారు. అలాగే లాంచీ స్టేషన్‌లో ఇన్‌చార్జి మేనేజర్ వినాయతుల్లా, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పట్టాభి రామయ్య, ఫిల్టర్ హౌస్‌లో జేఈ లక్ష్మీనారాయణ, హరిత రిసార్ట్స్‌లో మస్తాన్‌రావు, ఏపీఆర్‌డీసీలో ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి, ఏపీఆర్‌జేసీలో ప్రిన్సిపాల్ సరోజిని, సోషల్ వెల్ఫేర్‌లో ప్రిన్సిపాల్ మేరీ మంజుల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ పాత్లావత్ రామ్‌చంద్‌నాయక్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డిపేంద్రనాథ్ బోయి, నాగార్జునకొండ క్యూరేటర్ కమల్ హసన్‌రావు, సీఏ వెంకటయ్య, హార్టికల్చర్ ఫోర్‌మెన్ వెంకట నరేష్, జేఈ బాబుమియా తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

వెల్దుర్తి: మండలంలో పలు చోట్ల స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, శిరిగిరిపాడు ఆశ్రమ పాఠశాలలో మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గుండ్లపాడు,శిరిగిరిపాడు జెడ్పీహెచ్ఎస్‌ల్లో ఎస్ఎంసీ చైర్మన్‌లు శ్రీనివాసరావు, వెంకట గురవయ్య, శివారెడ్డిలు జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వెల్దుర్తి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఎం.సత్యనారాయణ, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మండాది ఎంపీపీ స్కూల్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ సైదారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటి జెండా వందనం చేశారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కారెంపూడిలో...

కారెంపూడి: మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీవీఆర్‌సీహెచ్ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కారెంపూడి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరావు, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే వివిధ ప్రభుత్వ పాఠశాలలు పంచాయతీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఐ వాసు పాల్గొన్నారు.



మాచర్ల కోర్టులో...

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం



పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, గురజాల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహనీయులను మనం గుర్తు తెచ్చుకోవాలని, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్యం కోసం పాటు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట సుబ్బారావు, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు, కౌన్సిలర్లు మాదాల కిరణ్, కత్తెరపు వాసుదేవరెడ్డి, జూలకంటి శ్రీనివాసరావు, గర్నె నాగేశ్వరరావు, సైదావలి, వెంకటేశ్వర్లు, ఇల్లూరి వెంకయ్య వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

మాచర్ల రూరల్: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాన్ని మరువరాదని, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో మనమందరం భాగస్వాములమవుదామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దేనన్నారు. టీడీపీ నాయకులు, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్‌వోలు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బూడిద మంగమ్మ నేతృత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హాజరై జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్ గాదె శ్రీను, నరేష్, విజయ్ తదితరులున్నారు. కంభంపాడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం రామిరెడ్డి విజయ కుమారి నేతృత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంటచింతలలో..

రెంటచింతల: భారతమాతను బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు తెల్లదొరలను దేశం నుంచి తరిమికొట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని తహసీల్దార్ జి.కరుణ కుమార్, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద, ఫాతిమా విద్యానికేతన్‌లో తహసీల్దార్ జి.కరుణ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సంపూర్ణమ్మ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ నాగార్జున, రెంటచింతల పంచాయతీ కార్యాలయం వద్ద ఈవోపీఆర్డీ అనంత కోటేశ్వరరావు, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావులు జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఏపీ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులు పలువురు దేశ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ షేక్ మస్తాన్‌వలి, పీహెచ్‌సీ వద్ద మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, పశు వైద్యశాల వద్ద డాక్టర్ బషీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. పలు పాఠశాలల్లో జాతీయ జెండాలను హెచ్ఎంలు ఎగుర వేశారు. వర్మీ కంపోస్ట్ కేంద్రం వద్ద పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమాలలో దుర్గి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, సర్పంచ్‌లు పూజల పుష్పావతి, పేర్ల చౌడమ్మ, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, కన్నెగంటి హనుమంతు వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, గాలి ప్రతాప్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ వై.రమేష్, బొడపాటి రామకృష్ణ, మూలి రాజారెడ్డి, మూలి రాయపురెడ్డి, మొండెద్దు చిన శౌర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గురజాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

మాచవరంలో...

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సచివాలయాలలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్లు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ శివాయాదవ్, తహసీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జి ఎమ్మార్వో కుటుంబరావు, పీహెచ్‌సీలో డాక్టర్ ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సతీష్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ-2 శ్రీధర్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈఈ మస్తాన్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎస్ఎంసీ సభ్యులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో..

పిడుగురాళ్ల: పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.కుమారస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జూనియర్ డివిజన్ ఇన్‌చార్జి జడ్జి కిలారు వీర వెంకట సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కుమారస్వామి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకట్రావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని 17 సచివాలయాల్లో, పలు పాఠశాలల్లో జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

+ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తుమ్మలచెరువు గ్రామ హైస్కూల్‌లో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ లైమ్ సిటీ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో రసూల్ పేట ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న విగ్రహం వద్ద స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు పాల్గొని స్వాతంత్ర్య సమరంలో వడ్డెర ఓబన్న సేవలను తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ బీసీ సెల్ కన్వీనర్ కందులూరి శివయ్య, కౌన్సిలర్ ఉప్పు వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాసరావు, తిరపతి వెంకటేశ్వర్లు, గోగుల వెంకటేశ్వర్లు, తిరపతి రాజు, తిరుపతయ్య, అంజిబాబు, కొండ, చినబాబు, బుజ్జి పాల్గొన్నారు.

మాచర్లలో...

మాచర్ల : పట్టణంలోని సివిల్ జడ్జి కోర్టులో జాతీయ జెండాను జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ ఎగురవేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, వివిధ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, హెచ్ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.హరిబాబు జాతీయ జెండాను ఎగురవేసి ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రభాకర్, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ కిషోర్‌కుమార్, సాగర్ రోడ్డులోని రవాణాశాఖ కార్యాలయంలో ఎంవీఐ శేషారెడ్డి, ఏడీఏ జగదీశ్వరరెడ్డి, పంచాయతీ రాజ్ కార్యాలయంలో ఏఈ బాబ్జినాయక్, ప్రతిభ, పల్నాడు జూనియర్ కాలేజీల్లో కిడ్స్, కృష్ణవేణి, వాణి విద్యానికేతన్, శ్రీహర్ష, నారాయణ పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్, హెచ్ఎంలు, ఎంఈవో కార్యాలయంలో కాంతారావు, అల్లి సురేష్, ఉపాధి హామీ కార్యాలయంలో నాగశ్రీనివాస్, ఆర్టీసీ డీఎం ఆర్.పిచ్చయ్య, ఆయా సచివాలయాల్లో అడ్మిన్‌లు, ఉద్యోగులు జాతీయ జెండాలను ఎగుర వేసి మహనీయులకు నివాళులర్పించారు.

దుర్గిలో...

దుర్గి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఇమ్మనేని ఫణీంద్రకుమార్, ఎంపీపీ యేచూరి సాయిశంకర్ వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేజీబీవీలో విద్యార్థినులకు పోటీలు నిర్వహించి విద్యా కమిటీ వైస్ చైర్మన్ అన్నపూర్ణమ్మ బహుమతులు అందజేశారు. దుర్గి, రాజానగరం పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు శాంత, రమేష్‌నాయుడు, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పలు పోటీలు నిర్వహించి బహుమతులందించారు. కంచరగుంట ఎంపీయూపీ పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

దాచేపల్లిలో..

దాచేపల్లి : దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా గురువారం జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల జాను, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వైవీ కుటుంబరావు, సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎ.సురేంద్రబాబు, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవోలు కాంతారావు, పినాకపాణిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. శ్రీనగర్, రామాపురం, ముత్యాలంపాడు, తంగెడ గ్రామాల్లో సర్పంచ్‌లు నాగిరెడ్డి, ఇమామ్‌వలి, వెంకటచారి, కాశయ్యలు జెండాను ఎగురవేశారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దిన వేడుకల్లో జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, మాజీ ఎంపీపీ కొప్పుల సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు రమేష్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కృష్ణ, సుభానీ, జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నగర పంచాయతీ పరిధిలో పలు చోట్ల జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మాజీ సర్పంచ్‌లు తంగెళ్ల శ్రీనివాసరావు, బెల్లంకొండ బద్రి, మాజీ ఎంపీపీ అంబటి శేషగిరిరావు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, డాక్టర్ కర్నాటి వరలక్ష్మీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లరూరల్‌లో...

పిడుగురాళ్లరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయుల విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జి ఎంపీపీ గార్లపాటి అనసూర్య జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాశయ్య, సీనియర్ నాయకులు గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సాతులూరి బాబు, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురజాలలో...

గురజాల : ఎందరో మహనీయుల త్యాగ ఫలం స్వాతంత్ర్యం అని వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ అన్నారు. స్థానిక కోర్టులో న్యాయమూర్తులు శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ పోలు పవన్నయి, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నగేష్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ, కో ఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్, సబ్ జైలులో సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజు, ప్రసాద్‌లు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జంగమహేశ్వరపురం, చర్లగుడిపాడు గ్రామ సచివాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో కార్యాలయాల సిబ్బంది, ఉద్యోగులు ఉన్నారు.



నాగార్జునకొండలో జెండా వందన కార్యక్రమం

100 అడుగుల ఎత్తులో త్రివర్ణ పతాకం



దాచేపల్లి : త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. పల్నాడు ప్రాంతంలోనే మొట్టమొదటిసారిగా 100 అడుగుల స్తంభంపై జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. మండలంలోని గామాలపాడు గ్రామ సమీపంలోని ఆంధ్రా సిమెంట్స్ ఫ్యాక్టరీ గార్డెన్‌లో వేలాదిమంది కార్మికులు, విద్యార్థుల సమక్షంలో జాతీయ జెండాను ఫ్యాక్టరీ జేఎండీ సమ్మిడి శ్రీకాంత్‌రెడ్డి గురువారం ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత, అభివృద్ధి కోసం మనమంతా పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 100 అడుగల స్తంభంపై జాతీయ జెండాను ఆవిష్కరించటం సంతోషంగా ఉందని, అద్దంకి–నార్కెట్‌పల్లి హైవే మీదుగా రాకపోకలు సాగించే ప్రతి ఒక్కరికి ఈ త్రివర్ణపతాకం మనం భారతీయులమని గుర్తు చేస్తుందని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అనంతరం దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ సీఎఫ్‌వో ప్రసాద్, ప్లాంట్‌హెడ్ సుబ్బారావు పాల్గొన్నారు.



కంభంపాడు జెడ్పీహెచ్ఎస్‌లో...



పిడుగురాళ్లలోని జూనియర్ సివిల్ కోర్టులో...



పొందుగుల పంచాయతీ కార్యాలయం వద్ద...



కారెంపూడిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ప్రసాద్



గురజాల కోర్టులో...



రెంటచింతలలోని ఫాతిమా విద్యానికేతన్‌లో తహసీల్దార్ కరుణ కుమార్, ఎంపీపీ సంపూర్ణమ్మ



వర్మీ కంపోస్ట్ షెడ్డు వద్ద పారుశుద్ధ్య కార్మికులను సన్మానించిన అధికారులు, నాయకులు



మాచవరం మండల పరిషత్ కార్యాలయంలో...



పిడుగురాళ్లలోని వడ్డెర ఓబన్న విగ్రహం వద్ద...



విద్యార్థులకు నోటు పుస్తకాలు, చాక్లెట్లు పంపిణీ చేస్తున్న హజరత్తయ్య గుప్తా



మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీపీ అనసూర్య తదితరులు

ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

మాచర్ల ఎమ్మెల్యే జేబీఆర్

వెల్దుర్తి: ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది ప్రాణ త్యాగం చేశారన్నారు. ఆ మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమన్నారు.

మాచర్ల : స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకొని మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని గ్రంథాలయం, పురపాలక సంఘ కార్యాలయం, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. గాంధీ, వల్లభాయ్ పటేల్, భగత్‌సింగ్ లాంటి మహనీయుల స్ఫూర్తి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో నగదు బహుమతులను అందజేశారు. అంతకు ముందు ఆయా కార్యాలయాలలో ఎమ్మెల్యేకు మెప్మా, పురపాలక సంఘ, గ్రంథాలయ అధికారులు స్వాగతం పలికారు.



వెల్దుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే జేబీఆర్